సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా జెజ్జరి రాము

తొలి సమయం కొత్తగూడ 17 ఫిబ్రవరి 2026గంగారం, న్యూస్‌టుడే:

గంగారం మండల సర్పంచుల ఫోరం ఎన్నికలు సోమవారం నిర్వహించగా, స్థానిక సర్పంచి జెజ్జరి రామును ఏకగ్రీవంగా ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. మండలంలోని సర్పంచులు ఏకమత్యంతో ఆయనకు బాధ్యతలు అప్పగించారు.ఫోరం ప్రధాన కార్యదర్శిగా బచ్చల లక్ష్మణ్‌రావు, ఉపాధ్యక్షుడిగా ముడిగ వీరభద్ర ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా సురేష్, తార, రామారావు, సంధ్యరాణి, కృష్ణరావులను ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షుడు జెజ్జరి రాము మాట్లాడుతూ, మండలంలోని గ్రామాల సమగ్రాభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పారదర్శక పరిపాలన లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. గ్రామీణ సమస్యల పరిష్కారానికి సర్పంచులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు. మండల అభివృద్ధికి ఈ ఫోరం వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తమైంది

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 25 నుండి మార్చి 16 వరకు..

ఈ పరీక్షలు సజావుగా జరిగే విధంగా అన్ని శాఖల వారు సహకరించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

తొలి సమయం మహబూబాబాద్, ఫిబ్రవరి.17:

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 16 వరకు జరుతాయి,.ఈ పరీక్షలు సజావుగా జరిగే విధంగా అన్ని శాఖల వారు సహకరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ తో కలిసి అన్ని శాఖల వారితో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల పై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 18 సెంటర్లలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగునని, మొదటి సంవత్సరం విద్యార్థులు 4158, రెండో సంవత్సరం విద్యార్థులు 4129, మొత్తం 8287 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరగునన్నారు.పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ బందోబస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారి, ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ ఉంటారని విద్యార్థులకు సీసీ కెమెరా నిఘా లో పరీక్షలు నిర్వహించబడునని అన్నారు.విద్యార్థులు కళాశాల లాగిన్ లో హాల్ టికెట్లను తీసుకొన వచ్చు. హాల్ టికెట్లపై ప్రిన్సిపల్ సంతకం లేకుండా హాజరు కావచ్చును. అన్ని పరీక్ష కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో పోలీస్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, డి ఎం హెచ్ ఓ, పోస్టల్ డిపార్ట్మెంట్, రెవిన్యూ డిపార్ట్మెంట్ మొదలైన వారు పాల్గొన్నారు.

కెమెరా నిఘా లో పరీక్షలు నిర్వహించబడునని అన్నారు.విద్యార్థులు కళాశాల లాగిన్ లో హాల్ టికెట్లను తీసుకొన వచ్చు. హాల్ టికెట్లపై ప్రిన్సిపల్ సంతకం లేకుండా హాజరు కావచ్చును. అన్ని పరీక్ష కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో పోలీస్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, డి ఎం హెచ్ ఓ, పోస్టల్ డిపార్ట్మెంట్, రెవిన్యూ డిపార్ట్మెంట్ మొదలైన వారు పాల్గొన్నారు.

నర్సింహులపేట మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

తొలిసమయం నర్సింహులపేట ఫిబ్రవరి 17 :

నర్సింహులపేట మండల కేంద్రంలో అంబెడ్కర్ సర్కిల్ లో మాజీ సీఎం , బీఆర్ ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు , నర్సింహులపేట గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ యొక్క కార్యక్రమనికి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మైధం దేవేందర్,మరియు మండల ప్రధాన కార్యదర్శి కుంభం సుధీర్ రెడ్డి హాజరయ్యారు,జగదీశ్వర్ మాట్లాడుతూ కేసీఆర్ గారు మనకు తెలంగాణ తెచ్చిన గొప్ప నాయకుడు, కేసీఆర్ గారు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అన్నారు,ఈ యొక్క కార్యక్రమంలో వివిద గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు, సీనియర్ లీడర్లు, వివిద గ్రామ సర్పంచ్ లు, వార్డు మెంబెర్లు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు. బండ బిక్షం రెడ్డి, మరియు మాజీ ఉప సర్పంజ్ కార్ల నాగన్న, మాజీ మండల అధ్యక్షులు ఖాజా మియా ,3వ వార్డు మెంబర్ దూరు శ్రీపాల్, బీఆర్ఎస్ కార్యకర్త కోమిరె ఉపేందర్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు..

వనపర్తిలో బీసీలను గొంతు కోస్తున్న ముగ్గురు రెడ్లు

తొలి సమయం, వనపర్తి ఫిబ్రవరి 17

వనపర్తి లో చల్లారని కాంగ్రెస్ లొల్లి కాంగ్రెస్ కౌన్సిలర్ చీర్ల రజిని రాజీనామా,బీసీలను రాజకీయంగా అణిచివేత తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు బీసీ జేఏసీ కో చైర్మన్ శేఖర్ ఆరోపణ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో ముగ్గురు రెడ్ల మధ్య బీసీలు రాజకీయంగా అణచివేతకు గురి అవుతున్నారని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీసీ మహిళ సగర సంఘం సామాజిక వర్గానికి చెందిన చీర్ల రజిని రాజీనామా చేయడం జరిగిందని రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు తెలంగాణ బీసీ జేఏసీ కో చైర్మన్ శేఖర్ ఆరోపించారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సగర సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎంతో కాలం నుంచి పనిచేస్తున్న స్వర్గీయ చీర్ల కృష్ణయ్య తనయుడు చీర్ల విజయ్ చందర్ సతీమణి రజిని ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి మూడో వార్డు కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలిచిందని ఎన్నికల కంటే ముందు మున్సిపల్ చైర్మన్ పదవి ఇస్తామని నమ్మించి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శివసేనారెడ్డి తో పాటు సీనియర్ మాజీమంత్రి పెద్దమనిషి ప్రస్తుతం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడుగా కొనసాగుతున్న జి చిన్నారెడ్డి ముగ్గురు రెడ్లు ఏకమై ఒక మహిళ బీసీ బిడ్డకు చైర్మన్ పదవి దక్కకుండా ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఎక్కడ కూడా పనిచేయని వ్యక్తులకు మున్సిపల్ చైర్మన్ పదవి కట్టబెట్టడం పట్ల ఆయన తీవ్ర అసహనాన్ని ఆవేదనను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొన్ని సంవత్సరాల పాటు ఏ పార్టీకి తొత్తుగా పని చేయకుండా నిబద్ధతతో నమ్మిన పార్టీలో కొనసాగుతూ అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ పార్టీలోనే రాజకీయ జీవితంలో కాంగ్రెస్ పార్టీ అంటే చీర్ల కృష్ణయ్య అనే పేరు వనపర్తిలో ఉన్నప్పటికీ తమ కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పదవి దక్కకుండా ముగ్గురు రెడ్లు మూడు ముక్కలాట రాజకీయాలు చేస్తూ కుట్రలు కుతంత్రాలు వర్గాలు వర్గ విభేదాలు ఉన్నట్లు నటిస్తూ చివరకు చైర్మన్ పదవి బీసీలకు ఇవ్వకుండా అగ్రవర్ణాలకు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఈ ముగ్గురు రెడ్లు నమ్మించి గొంతు కోసినట్లు ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. వనపర్తి నియోజకవర్గం లో గత కొన్ని సంవత్సరాల నుంచి రాజకీయంగా బీసీలను ఎరుగకుండా అణచివేస్తూ రెడ్ల రాజ్యం కొనసాగుతుందని ఇది ఎంతవరకు కొనసాగుతుందో తేల్చుకుంటామని హెచ్చరించారు. స్థానికులు కాకపోయినా ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి రాజకీయాలు చేస్తూ స్థానికులను రాజకీయంగా బొంద పెడుతున్నారని వనపర్తి స్థానికులకు రాజకీయంగా అవకాశం దక్కకుండా ఇతర ప్రాంతాలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చలామణి అవుతున్నారని ఆయన ఆరోపించారు. ఒక గ్రామ ఎంపీటీసీగా గెలుపొందిన ఎమ్మెల్యే మండల పరిషత్ అధ్యక్షుడుగా పనిచేసి ఏకంగా శాసనసభలో బీసీ ఓట్లతో బీసీలను మభ్యపెట్టి మోసం చేసి ఎమ్మెల్యేగా గెలుపొంది శాసనసభలో అడుగు పెట్టింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో రాజకీయాలలో బీసీలకు ప్రాధాన్యత కల్పిస్తామని బీసీల పట్ల కపట ప్రేమ చూపించిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను నమ్మించి మోసం చేస్తుందని అన్నారు. వనపర్తి లో బీసీలు రాజకీయంగా ఎదగకుండా కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నారని ఓట్లు వేయించుకోవడం ఆ తర్వాత బీసీలను అణచివేయడం ఎన్నో సంవత్సరాల నుంచి ఈ చరిత్ర ఇక్కడ కొనసాగుతుందని త్వరలోనే ఈ చరిత్రకు స్వస్తి పలికే విధంగా బీసీ సమాజాన్ని ఏకం చేసి ఇక్కడ అగ్రవర్ణాల పెత్తనం రాజకీయాలను నడవకుండా చేస్తామని ఆయన హెచ్చరించారు. కేవలం ఓట్లు వేయడానికి బీసీలు ఓట్లు మావి సీట్లు మీకు అంటూ ఆయన ఘాటుగా విమర్శించారు. బిచ్చగాళ్ళ పదవులు బీసీలు తీసుకునే ప్రసక్తి లేదని అందుకే గంటసేపు లోనే కాంగ్రెస్ పార్టీ నుంచి కౌన్సిలర్ గా గెలుపొందిన బీసీ ముద్దుబిడ్డ సగర సంఘం ఆడపిల్ల చీర్ల రజిని గంటసేపు లోనే తన రాజీనామా పత్రాన్ని ముఖంపై విసిరి పడేసిందని ఆయన పేర్కొన్నారు. డబ్బులకు అమ్ముడుపోతున్న నాయకులు అగ్రవర్ణాలకు పదవులు ఇస్తున్నారని కోట్ల రూపాయల డబ్బులు తీసుకొని చైర్మన్ పదవి అమ్ముకున్నారని ఆయన ఆరోపించారు. చీకటి ఒప్పందాలతో ఎంతకాలం ఎన్ని రోజులు ఈ రాజకీయాలు చేస్తారని రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. దమ్ముంటే వనపర్తి ఎమ్మెల్యేగా రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అప్పుడు బీసీల సత్తా చూపిస్తామని సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ హెచ్చరించారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాల పట్ల మున్సిపాలిటీ చైర్మన్ పదవి విషయంలో వనపర్తి ఎమ్మెల్యే తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనారెడ్డి తో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి ముగ్గురు రెడ్ల పైన రేపటి నుంచి కార్యచరణ ప్రారంభిస్తామని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా సగర సంఘం నాయకులు తిరుపతయ్య సాగర్, చీర్ల విజయ్ చందర్‌తో పాటు మరి కొంత మంది పాల్గొన్నారు.

శ్రీరంగాపూర్ నుండి పెబ్బేరుకు షట్టల్ బస్సు నడిపించాలని వినతి పత్రం

తొలి సమయం శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 17

టీజీఆర్టీసీ డిపోమేనేజర్ కలిసిన్న శ్రీరంగాపూర్ మండల నాయకులుతేదీ 17-02-2026 నాడు శ్రీరంగాపూర్ మండలంనకు చెంధిన్నా సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ , శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ కళ్యాణికారి ఖాజా మరియు నాయకులు శ్రీరంగాపూర్ మండల కేంద్రంనకు బస్సు సౌకర్యము లేక మండల కేంద్రానికి వచ్చి ఆఫీసు మరియు ఆఫీసు లకు వారి పనులకు వచ్చే రైతులకు, ప్రజలు ప్రయాణికులు,పుణ్య శేత్రం శ్రీరంగపూర్ ఆలయం వచ్చే భక్తుల కు బస్సు సౌకర్యము లేక ఈబ్బందులు పడుతున్నరు. కావున గతములో శ్రీరంగాపూర్ నుండి పెబ్బేరు మండలం వరకు 8 ట్రిప్పుల బస్సు సౌకర్యం ఉంది.ఎపుడు కూడా ఆ బస్సు సౌకర్యము కల్పించాలని నాయకులు మండల ప్రజలు భక్తులు కోరుతున్నారు.కావున్నా వెంటనే బస్ సౌకర్యము కల్పించాలన్నీ వారు డిపో మేనేజర్ ను కొరారు. మార్చి నుండి జరిగే జాతర ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడపాలని శ్రీరంగాపూర్ మండల నాయకులు కొరారు.ఈ కార్యక్రమంలో, శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ కళ్యాణికారి ఖాజా. సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ మండల అధ్యక్షుడు .వెంకటస్వామి, పర్వతాలు,

యువ కెరటం తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తునం శ్రవణ్

డ్రా పద్ధతిలో ఎన్నిక పాల్గొన్న ఎంపీ కడియం కావ్య ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 17

తొర్రూరు ఎన్నికల్లో ప్రజాస్వామ్యమే గెలిచింది ఎర్రబెల్లి పగటి కలలకు పులిస్టాప్ రెండు దెబ్బలతో బి ఆర్ ఎస్ దిమ్మ తిరిగింది ఐక్యంగా ఉంటూ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో విజయం సాధించాలి పాలకుర్తిలో సంబరాలుఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎంపీ కావ్య -పాలకుర్తిసమన్వయంతోనే తొర్రూరు మున్సిపాలిటీని చేజింగ్కించుకొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశామని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో మంగళవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్యలతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బాణాసంచా సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎంపీ కావ్య లు మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యమే గెలిచిందని తెలిపారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పగటి కలలు కన్నాడని, పగటి కలలతో పాటు వెన్నుపోటు కుట్రలకు చరమగీతం పాడి తొర్రూరు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లను డ్రా పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని తెలిపారు. ఏడిచే మగాళ్లను ఎన్నటికీ నమ్మరాదని, ఏడిచి ప్రజలను మోసం చేయడంలో దయాకర్ రావు ఘనుడని ఆరోపించారు. తొర్రూరు మున్సిపాలిటీ ని కైవసం చేసుకునేందుకు అనేక కుట్రలు చేశాడని, కాంగ్రెస్ కార్యకర్తల పైకి బిఆర్ఎస్ కార్యకర్తలను ఉసిగలిపి భౌతిక దాడులకు పాల్పడ్డాడని ఆరోపించారు. కాంగ్రెస్ అంటేనే ప్రజలు, ప్రజలు అంటేనే కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. డ్రా పద్ధతిలో కాంగ్రెస్ అభ్యర్థులే చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు సాధించుకోవడం ప్రజాస్వామ్యం కాంగ్రెస్ పార్టీ వైపు ఉందని స్పష్టమైందని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన మున్సిపోల్ ఎన్నికల యుద్ధంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు, శక్తివంచన లేకుండా, నిస్వార్థంతో కృషి చేశారని, తొర్రూరులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురడమే లక్ష్యంగా పనిచేశారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజల సహకారంతో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో దయాకర్ రావును ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి కొట్టిన దెబ్బకు కోలుకోలేదని, 2026 తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎంపీ కావ్య కొట్టిన దెబ్బకు లేవ లేని స్థితిలో పడిపోయాడని తెలిపారు. తొర్రూరు మున్సిపాలిటీ అగ్నిపరీక్షల ఎన్నికల్లో కార్యకర్తల కష్టానికి వెలకట్టలేమని, అదే స్ఫూర్తితో రాబోవు ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపికకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు సమానంగా ఉన్నప్పటికీ డ్రా పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అదృష్టం వరించిందని తెలిపారు. తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికలు మరింత బాధ్యతను పెంచాయని, పాలకుర్తి నియోజకవర్గం వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆనందం లేదని, తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు డ్రాలో విజయం సాధించడంతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి మానసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడియా మంజుల, తొర్రూరు మున్సిపల్ చైర్మన్ డి శ్రావణ్, వైస్ చైర్మన్ జ్యోతి, తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్మియా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధరావత్ సురేష్ నాయక్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి,పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ వీరమనేని యాకాంతరావు,సర్పంచులు లోని శ్రీనివాస్, గాదరి కుమార్, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్లు మారం శ్రీనివాస్, చిట్యాల మాజీ ఎంపిటిసి మమ్మద్ రహీం మారుజోడు సంతోష్, వల్లెపు రవి లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ మున్సిపల్ ఎలక్షన్‌కు చుక్కెదురు

ఫలించని వ్యూహం 144 సెక్షన్ అమలు సీఎంఓ స్థాయిలో పోలీస్ బందోబస్తు

తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 17

ఈరోజు జరిగిన మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో డ్రా పద్ధతిలో తీయడం వలన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కన్నీరు అయ్యారు ఎంపీ కడియం కావ్య కు ఓటు లేదని టిఆర్ఎస్ పార్టీకే చైర్మన్ వైస్ చైర్మన్ అయితదని ఊహించి 9 మంది కౌన్సిలర్లను గెలిచిన కానీ ఫలితం దక్కని వైనం ఎన్ని రోజులుగా చైర్మన్ పదవి తమ పార్టీ బి ఆర్ ఎస్ కైవసం చేసుకుంటుందని ఆనందోత్సవంలో ఉన్న దయాకర్ రావుకు ఈరోజు జరిగిన ఎలక్షన్ ఒక్క అవకాశం కూడా రాకుండా జరిగింది 9 వార్డులు గెలిచిన టిఆర్ఎస్ ఏడు వార్డులు గెలిచిన కాంగ్రెస్ చివరికి ఎంపీ ఓటు ఎమ్మెల్యే ఓటు వల్ల మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ కోల్పోయిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పెద్దమ్మ గుడి నిర్మాణమునకు విరాళం అందించిన వెంకటాపూర్ నాయి బ్రాహ్మణ (మంగలి) సంఘం

తొలి సమయం శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 17

శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో పెద్దమ్మ గుడి నిర్మాణం జరుగుతున్న సందర్భంగా ప్రతి కులం నుండి దాతలుగా ముందుకు రావాలని గ్రామ ప్రజలు కోరడం జరిగింది దీనికి అనుకూలంగా వెంకటాపూర్ నాయి బ్రాహ్మణ సంగం(మంగలి) తరపున గ్రామ పెద్దల సమక్షంలో 25వేల 116 రూపాయలు గ్రామ పెద్దలకు గ్రామ ప్రజలకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూరగౌని భారతి ఎల్లా గౌడు పెద్దలు మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ వరలక్ష్మి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కుమ్మరి నాగన్న నాయి బ్రాహ్మణ (మంగలి)సంఘం సభ్యులు బాలకృష్ణ తిరుపతయ్య న్యాయవాది చంద్రశేఖర్ సురేష్ ఆంజనేయులు రాజు (డోలు) పాండు,రమేష్, పెద్ద వెంకటేష్ ,మంగలి కృష్ణయ్య, ఎం రఘు, గుమ్మడం కృష్ణయ్య, జర్నలిస్ట్ మెంటేపల్లి శంకర్ నాయుడు, రామసముద్రం అధ్యక్షులు మన్యం, డాక్టర్ సురేష్, కంసలి ధర్ముడు, కుమ్మరి ధర్మయ్య, కిట్టు, సాయి చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.